# భగ్నహృదయ

కె.యస్.రాజ్యం




"శ్యామలా! శ్యామలా!" అంటూ హడావిడిగా, సుందరం తలుపు తట్టాడు. వంటింటిలోనుండి తడిచేతులను పమిట కొంగుకు తుడుచుకుంటూ వచ్చిన శ్యామల తలుపు తీసి, ముఖంపై చిందర వందరగా పడిన ముంగురులను పైకి త్రోసుకొని, ఫ్లాస్కులో ఉన్న కాఫీని కప్పులో పోసి కుర్చీలో కూర్చున్న భర్తచేతి కందించింది ఆప్యాయతతో. వంటింటి పనిలో సతమతమౌతున్న శ్యామల అలసిన ముఖంపై చిరుచెమటతో తడిసిన కుంకం కొద్దిగా క్రిందికిజారి పచ్చని ముఖంమీద ఎంతో ఆకర్షణీయంగా ఉన్నది.

శ్యామల ముఖంవైపు చూస్తూ కాఫీ సిప్ చేస్తున్న సుందరం "శ్యామూ! ఫస్టుషోకి వెళదాము. పిల్లలూ నీవూ రెడీగా వుండండి. నేను మళ్ళా అరగంటలోవస్తాను. ఇంకా పిల్లలురాలేదా! ఎక్కడా సందడి లేదు అన్నాడు"

"అరుగోనండి పిల్లలు. వినయ్, కాంతి వాళ్ళ క్లాసులో ఫస్టురాంక్ తెచ్చుకున్నారు. మీతో చెప్పాలని ఎంతో ఆతృతతో రాత్రి 9 గంటల వరకు చూశారు. మీరేమో 11 గంటలకు వచ్చారాయె! పసివాళ్ళు కదూ! నిద్ర ఆపుకోలేక "మమ్మీ నీవు మర్చిపోకుండా నాన్నారికి చెప్పాలి" అని నిద్రపోయారు. మీరు వచ్చినపుడు విసుగుతో వున్నట్లుగా వుంటే నేనేమీ మాట్లాడలేదు. ఉదయం చెప్దా మనుకుంటూనే మరచాను.

"సరే మీరు తొందరగా తయారవండి. నేను బజారువైపు వెళ్ళివస్తాను" అంటూ మెట్లుదిగి వెళ్ళి పోర్టికోలోని కారు బయటకు తీసి బజారువైపు వెళ్ళాడు సుందరం.

తండ్రి వెళ్ళేవరకు వెనుకగదిలోవున్న వినయ్, కాంతి తండ్రి కనుమరుగైన వెంటనే బిలబిలలాడుతూవచ్చి తల్లిని చుట్టేసి మమ్మీ! మమ్మీ: లీలామహల్లోని సినిమా చాలాబాగుంటుందట. జంతువులు, పక్షులు మాట్లాడుతాయట. మా క్లాసుపిల్లలు చాలామంది చూచివచ్చినవారు చెప్పారు, మాసిస్టరు కూడ "చాలాబాగుంటుందాసినిమా, అది ప్రత్యేకించి పిల్లల కోసమే తీశారట. అందరూవెళ్ళి చూడండి అని అన్నారు. మమ్మల్ని తీసుకెళ్ళి చూపెట్టవూ!" అంటూ తల్లిభుజాలపై ఒకరూ! ఒడిలో ఒకరూ అలముకుంటూ తల్లి సమాధానం కొఱకు ఎదురు చూస్తున్నారు.

"అలాగే వెళదాము. మీనాన్నగారు కూడ వస్తారట! బాబూ వినయ్ బాత్‌రూమ్‌లోనికి పద స్నానం చేద్దువుగాని. లేమ్మాకాంతి! త్వరగా పాలుత్రాగి స్నానాలు చేస్తే డ్రస్సుచేస్తాను. మనం రెడీగా వుందాము, నాన్నగారిప్పుడే వస్తారు.. పదండిఅని అంటూ లేచింది."

"నిజమా మమ్మీ! నిజంగా నాన్నగారు మనల్ని సినిమాకి తీసికెళ్తారా నిజంగా చెప్తున్నావా"అంటూ నమ్మలేకుండావున్న సత్యాన్ని విన్నట్లు ఎంతో ఆతృతగా తల్లి ముఖంవైపు చూచారు.

"నిజంగా అందరం వెళదాం. మీరు త్వరగా పాలు త్రాగి రెడీ అవ్వండి." అంటూ చెరోచేత్తో పిల్లలను పొదివిపట్టుకొని వంటగదివైపు నడిచింది.

పనులు పూర్తిచేస్తూనే వుందిగాని ఆమె తలపులు వెనక్కి మళ్ళాయి. ఏమిటో ఈయనిగారి మనస్తత్వము పిల్లలకు కూడా అలవాటైపోయింది. తీరా వారు రాకపోతే పసిహృదయాలు నిరాశపడతాయి. పసి పిల్లలను నిరాశపరిస్తే మానసికంగా బలహీనులౌతారంటారు పెద్దలు. ఎన్నిసార్లిలా బయలుదేరమని నిరుత్సాహపరచలేదు! నేనంటే బాధననుభవించినా వారి మనస్తత్వానికి అలవాటుపడ్డాను. భవిష్యత్ ముందున్న ఈ పసివాళ్ళ మనస్సును క్షోభపెట్టకూడదనుకుంటాను. కాని నావల్ల తీరే కోర్కె లేమున్నాయి వాళ్ళకు అస్వతంత్రురాలను."

ఒకసారిలాగే ఊళ్ళోకి మంచి సర్కస్ వచ్చిందంటే వెళ్దామని అందరం రడీ అయ్యాము. తీరా కార్లో కూర్చున్నాక ఆయన స్నేహితు డెవరో ఆదరా బాదరా ఒగర్చుతూవచ్చి "హలో! సుందరం వెంకట్రావ్ 5 గంటల మెయిల్‌తో వచ్చాడు. నిన్ను అర్జెంటుగా వున్నవాణ్ణి ఉన్నట్టుగా తీసుకొని రమ్మన్నాడు." అనగానే వారు "సర్కస్‌కు రేపు వెళదాములే! ఇంకా పది రోజు లుంటుంది గదా! వాడు ప్రాణస్నేహితుడు. అర్జెంటుగా వాణ్ణిపుడు కలుసుకోవాలి చాలాకాలానికి వచ్చాడు. మీరు దిగండి" అన్నారు. మేము దిగగానే (నా స్నేహితురాలుతో సహా,) ఆ వచ్చిన స్నేహితునితో కార్లో వెళ్ళిపోయారు. నేను వారిమాటలకు విలువనిచ్చి, నమ్మి, నాకత్యంత ఆప్తురాలు, స్నేహమయి అయిన ఒకామెను సర్కసుకు రమ్మనమని కబురు చేయగా సాయంకాలము 4½ గంటలకే వచ్చింది. ఆమె అవివాహిత ఉద్యోగిని.ఒంటరిగా

సినిమాకు. షాపింగ్‌లకు కూడ వెళ్ళరు. తనుకూడ పిల్లల ముస్తాబుగా తోస్తది. వాళ్ళకు టిఫిను తిని పించి పాలు కలిపియిచ్చి, నాకు పనిలో సహాయ మొగా తొందరగా నాకు పని తెమిలినది. ఈహతా త్సంపూటనకు పేవంతో భిన్నురాలనై "జగతీ! మనము రిక్షాలో వెళదాము. పిల్లలను నిరుత్సాహ పరచటమెందుకు? వాళ్ళెంతో ఉత్సాహంతో ఎదురు చూస్తున్నారు." అని పనికుర్రాదిని పిల్చి రిక్షా పిలుచుకురమ్మన్నాను. పిల్లలిద్దరితోనూ నేనూ జగతి సర్కసు చూచివచ్చాము. మేము యింటికి వచ్చేప్పటికి వారు గదిలో పడుకొనివున్నారు. జగతిని పనికుర్రాడి సహాయంతో యింటికి పంపిం చాను. గదిలోకివెళ్ళి చూడగా వారు మెలకువతోనే ఉండి.మారాకను గమనించి, కళ్ళు మూసుకొన్నట్లు గ్రహించగలాను. పిల్లలు.నేనుబట్టలు మార్చుకొని, సర్కసు కబుర్లతో వాళ్ళిద్దరూ అన్నాలు తిన్నాక పక్కలువేసి పిల్లలను పడుకోబెట్టాను. నెమ్మదిగా ఏదో దిగులుగా, భయంగా వారిని సమీపించి "భోజనానికి లేవండి మనిద్దరంకూడ భోజనం చేద్దాము రండి" అన్నాను.

"రాత్రి పదకొండు గంటలకా భోజనం. నా కక్కరలేదు. అని ముసుగు తన్ని పడుకున్నారు. ఎంతో బ్రతిమాలాను. "వెళ్ళకనే పోదును. జగతి ముందు చిన్నబుచ్చుకోవాల్సి వచ్చిందే అని మనస పడి. ఏదో నాబాధను ఆమెకు తెలియనీయటం యిష్టంలేక, పిల్లలను నిరుత్సాహ పరచకూడదని ఆలోచించి వెళ్ళాను. మీతో కలిసే వెళ్దామని అందరం రడీ అయ్యాముకదా! ఇంట్లో పనికూడ ఏమీలేదని వెళ్ళానండీ! క్షమించండి! మీకు బాధ కల్గితే. కాని భోజనం మానటం ఎందుకు" అని ఎంతో ప్రాధేయ పడుతూ బ్రతిమాలాను. కాని వారికి నా ధోరణి చిరాకె త్తించింది. కోపంలో విసుక్కుంటూ "నీవు తిను, నేను నిద్రపోవాలి. లైటు తీసివెళ్ళు అని ముఖం చిట్లించుకుని గోడ వైపుకు తిరిగి పడుకున్నారు. నిర్లిప్తంగా లైటు తీసి హాల్లోకి వచ్చిసోఫాలో కూర్చున్నాను. నా తప్పేమిటో గ్రహించలేక పోయాను.

స్నేహితురాలి ముందు నా సంసారపు వెలితిని తెలియనీయ గూడదని ఆ విధంగా వెళ్ళాల్సివచ్చి నందుకు ఇదిపరిణామము. ఇటువంటి అశాంతంగాలు నాకు పరిపాటే. ఆఫీసు పని నైట్‌వర్కు. అని చెప్పి పేకాడటం, క్యాంప్‌లకు వెళతానని చెప్పి 2 లేక 3 రోజుల వరకు క్లబ్బులో వుండే విషయం నాకు తెలుసు గదా! నా భర్తలాంటి వారికి భార్య లకూ కోర్కెలు, ఆలోచనలు ఉంటాయి! అని వారి మేధస్సులకు తట్టదేమో! కనీసం పండుగ రోజు లలోనైనా భార్యా పిల్లలతో (నిజదారా, సుతులతో) కులాసాగా కబుర్లు చెప్పుకుంటూ ఇంటిపట్టు నుండి భోజనం చేయాలనే సరదా వారికుండదా! లేక అలా సర్దావడి వుండాలనే అభిలాష నా కుండటం తప్పా? ఇలాంటి నా తప్పులు నా సంసారంలో కోకొల్లలు.

నాకు మత్తిచేసి లేవలేని స్థితిలో వున్నా వారి క్లబ్బుకు. సినిమాలకు. డిన్నర్లకు ఏమీ అటంకము లేదు. క్లబ్బే భార్యా, సినిమాలే సంతానం. ఇలాటి వాటితో నా మనస్తత్వం సరిపుచ్చుకో లేకుండా వున్నది. భార్యాభర్తలకు అభిరుచులు, ఆశయాలు వేరైనా కొంతవరకు సర్దుకుంటే ఆ గృహమే నందనవనం.

ఇల్లు, ఇంట్లో సామానుకు, భోజనాది అవసరా లకు మాత్రమే గృహిణి యొక్క బాధ్యత అనే మనస్తత్వంగల మా వారితో నా మనస్సు తృప్తి చెందలేక పోవుచున్నది. అంగట్లో అన్నీ వున్నాయ్, అల్లుడి నోట్లో శని అన్నట్లుగా - ఇంట్లో ఆడంబ రాలకు, నిత్యావసరాలకు ఏ లోటూ లేదు.

కాని మనశ్శాంతి లేని జీవితం నిస్సారమేకదా. ఏ స్త్రీయిటువంటిబంగారుపంజరాన్ని కోరుకుంటుంది. భార్య వినువ శరీరావసరాలకు, గృహకృత్యాలకేనా మరే కోర్కెలు కలుగకూడదా! భార్య లనేవాళ్ళకు ఆలోచనా శక్తి అనే దాన్ని తీసివేయటానికి వీలైతే వాళ్ళ బొమ్మల్లాగా యాంత్రికంగా గృహంలో నడయాడుతూ సంసారావసరాలు నిర్వర్తించడానికి వుపయోగపడాతు.

"వివాహానికి పూర్వం నే నెన్నో వూహాగానాలు చేసి వాటికి రమ్య హర్మ్యాల్ని (గాలిలో) నిర్మించు కున్నాను. నా గృహజీవితాన్ని నలుగురూ మెచ్చే విధంగా తీర్చి దిద్దాలనే నా కోర్కెలకు ఒక రూపం వస్తుందని కలల్లో తేలిపోయేదాన్ని. తల్లిదండ్రిలేని నన్ను మేనమామ ఆయన భార్య ఎంతోగారాబంతో నాకేలోటు రానీకుండా పెంచి పెద్దచేసి విద్యాబుద్ధులు చెప్పించి నన్నెంతో ఆదరంతో చూచారు."

ఉన్నతోద్యోగి, వెనుక బాదరాబందీలేని అతను తక్కువ కట్నానికే (పదివేలు మాత్రమే) ఒప్పు కున్నాడు. వరుడని సంతోషించారు. ఇదంతా శ్యామల అందము తెచ్చిన అదృష్టమని అందరూ మురిశారు ఆనాడు. వారికున్న దాన్లోనే ఘనంగా జరిపించారు మా వివాహం. వివాహమైన కొత్తలో నన్ను ఎంతో అనురాగంతోచూచి వెంటనేఉద్యోగం చేసే ఊరికి తీసుకొని వచ్చారు.మా కొత్త సంసార మోజు ఒకసంవత్సరంలోనే తీరిపోయింది,తరువాత ఏదో యాంత్రికంగా కాలము గడపటం పిల్లలిద్దరు పుట్టటం జరిగింది.

పెంచినప్రేమతో నా మేనమామ, అత్త నన్ను చూడాలని ఎప్పుడైనా వచ్చినా శ్రీవారు కనీసం ఆ దంపతులను పలుకరించరు సరిగదా, పరాయి మనుషులు యింట్లో వున్నారనే విషయం గమనించ నట్లు ప్రవర్తించుతారు. అదే వారితరపు బంధువు లైనా, స్నేహితులైనా వచ్చినపుడు ఎంతో ఆప్యా యతతో పలకరించటం, సినిమాలు, షికార్లు మొద లైనవాటికి ఏ లోటూ రానీయరు, వెళల తరఖతీ పెదతండ్రి. పినతండ్రి కూతుండ్లు వచ్చివున్నా వారి నెంతో ఆదరించేవారు. వారిళ్ళలో శుభకార్యా లకు చాలా ఖర్చుపెట్టేవారు. ఈ దూరపు బంధు వుల రాకపోకలతో నాకు పనెక్కువైనా పిల్లల ఆలనా పాలనా విషయంలో అశ్రద్ధ చేసేదాన్ని. ఈ చాకిరీతో సతమతమై నా కేదైనా సుస్తీ చేసినా ఆప్యాయతతో పలుకరించరు సరిగదా! వంట త్వరగా కాలేదని. ఆఫీసుటైముకు అన్నీ అమర్చలే దని విసుక్కునేవారు. గ్రుడ్లనీరు గ్రుడ్లలోకుక్కునే దాన్ని. ఏ బాధ్యతలూలేని సంసారమని మురిసిన మేనమామ. అత్తయ్యలూ ఎంతో వ్యధ చెంది



మోడు బ్రతుకులు

వారు నాపరిస్థితికి. నాతల్లిదండ్రుల ద్వారా వారికి అందిన ఆస్తిని అంతా నాకేయిచ్చారు. పైగా నాపోషణ భారాన్ని వారేవహించారు నిస్వార్థతతో. మానవత్వ మనేది అందరి హృదయాల్లోనూ నశిం చదుగదా !

ప్రస్తుత పరిస్థితులలో వారిసంసారమే వారికి భారంగా ఉన్నది. ఆరుగురు పిల్లలవలన. కృతజ్ఞతా సూచకంగా నేను వారికేమీ సాయపడలేని స్థితిలో మున్నాను. కృతఘ్నురాలిగా బాధపడుతున్నాను.

నాసంసార జీవితంలో ఇదినాంది. ఇదినాకోర్కె అని తృప్తి పడటాన్కి నోచుకోలేదు. కనీసం నాకిష్టమైన కూరవండుకు తినడానికి కూడ అస్కారము లేదు. అన్నీవారి అభీష్ట ప్రకారము నెరవేరాల్సిందే. ఇంట్లో అన్నీ విందుగా ఉంటైగదా అని ఎన్నడైన జిహ్వాచాపల్యం చంపుకోలేక ఏదైనా వండినా ఆపూట వారు మిగతా కూరలు కూడ తీసి క్రిందికితోసి పచ్చడితో తినిలేస్తారు. "ఇల్లు, ఇల్లాలు వున్నా నాకు పచ్చడి మెతుకులే గతి" అంటూ!

ఇటువంటి అసంతృప్తి బ్రతుకు ఏ స్త్రీకి వద్దు ఎంత చిన్న విషయానికి బాధపడి మనశ్శాంతము లేక. ఏదో ఒక పొరపాటు (వంటకు సంబంధించిన ఏ ఉప్పు ఎక్కువగుటో) నా వలన జరుగుతుంది. దీనికి సర్వ్యవ సానము తీరని చివాట్లు నిరసన వ్రతమును. (యింట్లో మాత్రమే! బయట హోటళ్ళకేమీ లోటు లేదుకదా.)

పగలంతా గృహకృత్యాలల్లో అలసిన నేను నిరాహారంగా ఉంటే ప్రొద్దుటే లేవలేక పోయే దాన్ని. నీరసంగా ఉండేది. కొన్నాళ్ళు పరిస్థితులకు అలవాటుపడి. తరవాత ఒకగ్లాసు మజ్జిగ మాత్రం తాగి పడుకునేదాన్ని. కలత బారిన మనస్సుతో ఉన్ననాకు నిద్రాదేవత కరుణకు దూరమయ్యేదాన్ని.

స్త్రీ సంతోషానికి అతిస్వల్పమైన అవకాశాల్లో పేరంటము సినిమాలనేవి అందుబాటులోవి గదా! అతి సన్నిహితులు, ఇరుగు పొరుగు వారు పేరంటమునకు రానిచో ఆఫీసరు భార్యయని అతిశయము. అహంభావ మని ఆడిపోసుకుంటూ వుంటారుగదా! ఎప్పుడైనా పేరంటానికి వెళ్ళినా, ఇరుగు పొరుగువారి ప్రోద్బలంతో ఏసంవత్సరానికి ఒకటి లేక రెండు పర్యాయములు సినిమాచూచి వచ్చినచో తరువాత రెండు మూడు రోజుల వరకు మాయిద్దరిమధ్య మాటలుండవు. అకారణంగానన్ను ఎన్నిదుర్భాషలాడినా, వ్యంగ్యంగా మాట్లాడినా భరించి తల దించుకొని నోరు మూసుకోవాల్సిందే: ఈ 'స్పుత్నిక్' యుగంలో యిట్టిజీవితానికి అలవాటు పడేవారిని వేళ్ళతో లెక్క పెట్టవచ్చునేమో ! ఇటువంటి జీవితాన్ని విరమించుకోవాలని కోరుకోవటంలో ఆక్షేపణ లేదేమో? రోజుకు ఒకపర్యాయమైనా నాకీజీవితంవద్దు అనుకుంటాను. కాని ఆత్మహత్యకు తెగించలేక పోతున్నాను. కారణం యిదమిద్దమని చెప్పలేను. ఏదో అయాంత్రికంగా జీవిస్తున్నాను. నాపిల్లలేనా ఆరేజ్యోతికి వెలుగొందేట్లు చేస్తారని ఆశపడుతున్నాను.

నేనొక పర్యాయము లేవలేనిస్థితిలో ఉండగా ఆయన డాక్టరు స్నేహితుడురావటం తటస్థించింది. నన్ను పరీక్ష చేసిన అనంతరం రక్తం చాలా తక్కువగా ఉన్నదని టానిక్కులు వాడుతూ, పళ్ళుబాగా తినాలన్నారు. ఆహారంగా ఎక్కువ పాలు, గుడ్లు తీసుకోమన్నారు. నేనాస్థితిలో మందగా మందు తే లే దు. స రి గ దా వారిబందువులబ్బాయికి ఉద్యోగం యిప్పించుట కొఱకు అన్ని ఖర్చులూ భరించి ఆ అబ్బాయితో సహా బొంబాయిలో వారం రోజులుండి తిరిగి వచ్చారు. ఇదేనా భార్య ఎడల భర్తకుండేబాధ్యత ? ఇలాంటి ప్రవృత్తిగలవారిని ఏ విధంగా మార్చాలో తెలియుట లేదు. స్నేహితులు (క్లబ్బులు మిత్రులు మాత్రమే) ఎవరూరాని రోజున ఎంతో ఆప్యాయంగా పలకరించుతారు. బుద్బుద ప్రాయమైన తామరాకు మీద నీటిబొట్టువలె ఆ స్వల్పమైన ఆనందానికే ఎంతో తృప్తిపడి ఉపశాంతి పొందుతాను.

వినయ్, శాంతి పుట్టిన తరువాతకూడ వారిలో మార్పేమీ లేదు. నెలకు ఏ ఒకటి రెండు పర్యాయములో ఒక గంటసేపు పిల్లలను పలకరించుతూ ఇంట్లో సరదాగ కబుర్లుచెబుతూ కాలక్షేపంచేస్తారు. ఆ సమయానికి ఏ స్నేహితుడో (నా పాలిట శని గ్రహము)కొంపలు అంటుకున్నట్లు అరుచుకుంటూ వచ్చి క్లబ్బుకు తీసికొని వెళతాడు, పగలూ, రాత్రి అనే భేదం లేదు. పండుగ రోజున లేదు. మళ్ళీ ఏ రెండు రోజులకో గృహప్రవేశం. మనస్సుండబట్టలేక "అదేమిటండీ ! కనీసం పండుగపూటనైన ఇంట్లో సరదాగ భోజనంచేసే దానికి క్లబ్బులోనే ఉండిపోయారు. పిల్లలు ఒకటే గొడవ మీతోనే భోంచేయాలని ! వాళ్ళకు సర్దిచెప్పి అన్నం తినిపించే సరికి నానా హైరానా పడ్డాను" అని చెప్తుంటే "చాల్లే దండకం ! దర్టీ క్రీచర్ ! స్నేహితులతో కులాసాగా కాలక్షేపంచేస్తే నీకు కుళ్ళేమిటి మధ్య! వంటా పడ్డనా చేసి, ఇంటిపని చూసుకొనే ఆడదాని మాటలువిని ఇంటిలో కూర్చునే స్థితికి నేనింకా దిగజారలా !" అని కసిరేవారు పిల్లల ముందు.


పదిమనుషులముందు చీటికి మాటికి దూషింపబడటం నాకు మనస్కరించటంలేదు. నాలో దిన దినాన విసిగే ఓర్పు నశిస్తోంది. పదిమందిలోని కూడ వారింట్లోమన్న సమయంలో. ఏలెత్తి చూపే అవకాశమైనానాకులేదు ఎప్పుడైనా దానిని వినుక్కుంటే దానిముందే నన్ను చీవాటు పెడతారు. ఇంత న్యాయంగా ఏ స్త్రీ జీవితం గడుస్తుంది?

సంతోష సమయంలో (మావారి మూడ్సు కండిషన్‌లో ఉన్నప్పుడుసుమీ) ఎక్కడైనా వెళదామని బయలు దేరినా సక్రమంగా గమ్యస్థానం చేరుతామనే ఆశ ఎండమావుల లాంటిదే ! మధ్య దారిలోనే ఏదో ఒక అవాంతరంవచ్చి నన్నొళ్ళి విడిచి వెళ్ళిపోతారు.

ప్రతి మనిషికి తను తనవారనే మమత ఉంటుంది. ఉజ్వల భవిషత్ కోసం ఎదురు చూస్తాము. సర్వము మిత్రులు, మిత్రురాండ్రు. అనుకునేవారికి భార్య శత్రువు, ఇల్లు నరకము. పిల్లలు నలిగిన పేకముక్కలుగా, గాక మరెలా ఉంటై ? అల్లి బిల్లిగా గతాన్ని నెమరు వేసుకుంటున్న నాకు పాలవాడి కేకలు వినిపించి తృళ్ళిపడ్డాను. టైము చూస్తే 6 గంటలైనది. కాలం గడిచినదే నాకు తెలియకుండా కూర్చున్నాను. లేచి తలుపుతీసి పాలగిన్నె తెచ్చి పాలు పోయించుకొని వంటింటిలోనికి వెళ్ళి స్టౌమీద గిన్నెపెట్టాను. ఇంకేమున్నది ? గతాన్ని మరచి దినకృత్యాల్లో జొరబడ్డాను.

తరువాత పదిరోజుల్లో పిల్లలకు దసరా శలవలిచ్చారు. నాకిక గతాన్ని ఆలోచించే తీరికకూడ లేదు. వాళ్ళ ఆటపాటల్లో కాలగమనమే తెలియకుండా జరిగిపోయింది.

ఇంక రెండు రోజుల్లో సెలవులు పూర్తి అయిపోవుననగా సాయంకాలము 6 గంటలకు "మమ్మీ!



మమ్మీ ! ఆఫీసు ప్యూను వచ్చాడని" పిల్లలు పిలుస్తుంటే బాహ్య ప్రపంచంలోనికి వచ్చాను. వాకిట్లోకి వచ్చి "ఏమిటి అరుణాచలం !" అన్నాను.

"అమ్మా ! అయ్యగారి స్నేహితు లెవరో 6 గంటల రైలుకు వస్తారట కారు తీసుకొని అయ్యగారు ఆఫీసు పైపైస్టే కల్యాణిగారు ఎల్లారు. వచ్చే ఆయన ఆమెగారి అన్న అవుతారట! అందుకని పిల్లలను, మిమ్ములను సినిమాలకు తీసికొనివెళ్ళి దిగబెట్టమని నన్ను పంపించారమ్మా !" అని చెప్పాడు.

వాడి మాటలకు నేను నిరాశ చెందలేదు. నా కిటువంటి అనుభవమేమీ కొత్తగాదు గదా ! అందుకని అరుణాచలం తెచ్చి యిచ్చిన ఐదురూపాయిల నోటును తిరిగి వాడిచేతికి యిస్తూ "పిల్లలిద్దరిని జాగ్రత్తగా తీసుకు వెళ్ళి, నీవుకూడా పిల్లల దగ్గర కూర్చొని సినిమా చూసి మళ్ళా భద్రంగా పిల్లల్ని తీసుకురా!" అని చెప్పి రిక్షా పిలవమన్నాను.

"మీరు రారా అమ్మగారూ'

"నాకింకా వంటపని కాలేదు అరుణాచలం. నీవు తీసుకొని వెళ్లు ! ఫరవాలేదు"

"అమ్మా ! నీవు రావా అంటూ పిల్లలు చుట్టేసుకున్నారు నన్ను. "ఫర్వాలేదు ప్యూనుతో వెళ్ళిరండి నాన్నగారికి పని వున్నదట. నిద్రపోకుండా సినిమా చూచి రండని ఇద్దరినీ ముద్దుపెట్టుకుని రిక్షా ఎక్కించాను." ఈ విధమైన సంసారపు పోకడలతో, కాలగమనంలో పది సంవత్సరాలు సంసార చక్రాన్ని నెట్టాను. ఇంకెన్ని వసంతాలు ఈ విధంగా ఎదురు చూడాలో ! నా ఆలోచనా స్రవంతికి ఆనకట్టలాగా అన్నం పొంగి స్టౌకూడ ఆరిపోయి వాసనవస్తోంది. అదుర్దాగా తలుపు గడియపెట్టి లోని కడుగు పెట్టాను. ఈ భగ్న జీవితానికి తోడు పరధ్యాన మెక్కువైంది.

★

# అనల గీతం

ప్రౌఢత్వం ముసుగులోన దూరినవాడా !
మూడవ నేత్రం విప్పనివాడా !
ముక్కంటిని సైతం శక్తిలో
ధిక్కరించ గలిగినవాడా !
మూఢవర్గపు గణనలో
మునుముందున వచ్చేవాడా !
నిన్ను నీవు పోల్చలేని
నిరంజనుడా !
నిర్భాగ్యుడా !
సామాన్యుడా !

అసామాన్యుల
అక్కరల చదరంగంలో
అనాదిగా ఆటపావులాగా
అమరి బ్రతుకీడ్చే జడుడా !
ద్విపాద పశువులాగా
దినచర్యను నెమరేసున్న నరుడా !
నోరున్నా మాటాడలేని
ధీరుత్వం రూపందినవాడా !
పుంజీడు పొగడల పుణుకులకు
పొంగిపోతూ నిజాన్ని విస్మరించి
పూర్వపుణ్యంగా
ఏరుకు తింటున్నవాడా !

ఏహ్యానికి త్యాగమనే
ఏబ్రాసి అలంకారం అతికించుక
అసమర్థతకు సహనమనే
అబద్ధాల ఉత్ప్రేక్షలు చేర్చుకొంటున్నవాడా !

సామాజిక పెనుభారం
సహించి నిలుస్తున్న
అవనత శిరస్కుడా !
అధునాతన ఆదిశేషుడా !
అమృతంలో నీకా భాగం
ఆనాడే గాదు,
ఏనాడూ అందలేదు.

దర్పాలు నాకి దుర్బలులై
దరిద్రాన్ని మోస్తూ —
దరియందని దామోదరులై
నరవాహనుల చిరత్వానికి
చెరగని పునాదులై
మానుషతా స్మృతివిహీనులై
మధుర జీవనా వంచితులై
కుంచితులై, కుములుతున్న
అనేకులు అనాథులు
ధరణీ పుత్రులు
దరిద్ర మూర్తులు !

సంకెళ్ళను విడగొట్టుక
సమరాంగణ శ్రేణుల్లో
సింగాలై, నరసింగాలై
క్రుద్ధులై, కుపితులై
అరివర్గ రుద్రులై
అవని మాదేనంటు
ఆక్రమించాలిరా !

— రావెళ్ళ వెంకట రామారావు




రైల్వే స్టేషన్ వద్ద
రామాలయంవీధి

# ఇరులలో విరులు

(8 వ పేజీ తరువాయి)

ఎవరూ జవాబు చివలేక పోయారు. ఏమీ చెప్పకుండా ఎడారిలో పుష్పించిన మానులాగా ఉండేది.

రమకూడా చాలా గట్టిప్రయత్నం చేసింది. అసలేమయిందో తెలుసుకొందామని 'కొద్దిరోజుల్లో అంతా నీకే తెలిసిపోతుంది' అనేది జానకిఎప్పుడూ.

ఆ సమాధానం రమను మరింత భయపెట్టింది. కొద్దిరోజుల్లో ఏం చేస్తుందోనని అందుకే మరింత జాగ్రత్తగా వుండేది. ప్రతి సాయంత్రం వాళ్ళగది ఒక చేపల మార్కెట్ ! ప్రతిరాత్రి ఒకదర్బా!

* * *

విద్యార్థుల ఇకఇకలు పక పకలతో ఆనోట ఈ చెవికి ఈనోట ఆ చెవికి ఈ వింతవిషయం ప్రాకిపోయింది.

'ఎవరో పుణ్యాత్ముడు' అని ఎవరూ అంటే 'ఎవడో రోగ్' అన్నాడు సుందరం. విన్నరామం. అతన్ని బీచ్ కి తీసుకు పోయాడు.

'నిజంచెప్పు !' అన్నాడు.

'ఏమిటా నిజం?' సుందరం ప్రశ్నించాడు. ప్రశ్న మురికిలో పుట్టిన కుక్కగొడుగు. దీని నీడలో తలదాచుకోవాలని సుందరం ప్రయత్నం.

అనీడలోనే సురక్షితంగా ఉన్నానమకొని జానకి మీద సానుభూతి ఒలకబోస్తూ అతను మాట్లాడుతుంటే రామం పళ్ళు మండిపోయింది.

"ప్రతి సాయంత్రం జానకి నీగదికి వచ్చేది కదా !"

"వచ్చేది !" నాలుక కొరుకున్నాడు. తెగిపోలేదు. కాబట్టి మాట్లాడాడు "వచ్చేది, వెళ్ళేది. ఇంత అఘాయిత్యం ఎలా జరుగుతుంది? నా గురించి నీకు తెలియదా? నేనలాంటివాణ్ణా? నువ్వెలా అనుకున్నావు?"

[సశేషం]